:: " సుందరకాండ పఠనం " - కార్యక్రమ ప్రారంభంలో :: (10.05.2021)

01. పల్లవి : ఆది మూలమే మాకు అంగరక్ష ।
శ్రీదేవుడే మాకు జీవరక్ష ॥ ॥ ఆదిమూలమే ॥

02. చరణం : భూమిదేవి పతియైన పురుషోత్తముడే మాకు ।
భూమిపై నేడ నున్నా భూమిరక్ష ।
ఆమని జలధిశాయి అయిన దేవుడే మాకు ।
సామీప్య మందున్న జలరక్ష ॥ ॥ ఆదిమూలమే ॥

03. చరణం : మ్రోయుచు అగ్నిలో యజ్ఞమూర్తియైన దేవుడే ।
ఆయములు దాకకుండా అగ్నిరక్ష ।
వాయుసుతునేలినట్టి వనజనాభూడే మాకు ।
వాయువందు కందకుండా వాయురక్ష ॥ ॥ ఆదిమూలమే ॥

04. చరణం : పాదమాకసమునకు పారజాచే విష్ణువే ।
గాదిలియై మాకు ఆకాశరక్ష ।
సాధించి వేంకటాద్రి సర్వేశ్వరుడే మాకు ।
సాదరము మీరినట్టి సర్వరక్ష ॥ ॥ ఆదిమూలమే ॥

- - -